

క్రీడాకారిణికి ఎస్పి ఆర్థిక సహాయం

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

బుధవారం | 28 అక్టోబరు , 2026 | పేజీలు : 06



కాంగ్రెస్ పాలనలో
రైతులకు గోస

మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి

ప్రజాపక్షం/ మిర్యాలగూడ: తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం తలెత్తిన కరువు పరిస్థితులు ప్రకృతి ప్రకోపం వల్ల వచ్చినవి కావని, కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న రైతు వ్యతిరేక విధానాల వల్ల సంభవించిన కరువు అని మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్‌రెడ్డి ధ్వజమెత్తారు. మంగళవారం మిర్యాలగూడ పట్టణ కేంద్రంలో నిర్వహించిన నల్లగొండ, ఖమ్మం, వరంగల్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఓటరు నమోదు సన్నాహక సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో కృష్ణా, గోదావరి నదులు సమృద్ధిగా ప్రవహిస్తున్నప్పటికీ, వాటి జలాలను సద్వినియోగం చేసుకొని చివరి ఆయకట్టు వరకు నీరందించడంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం దారుణంగా విఫలమైందని మండిపడ్డారు. తెలంగాణ హక్కుగా రావాల్సిన కృష్ణా నీటిని జూరాలకు సమీపంలోని ఎత్తిపోతల పథకాల ద్వారా తోడకుండా ఆంధ్రా ప్రాంతానికి తరలిపోతుంటే ప్రభుత్వం చూస్తూ ఊరుకుందని ఆరోపించారు. ఇక్కడి రైతుల ప్రయోజనాలను పక్కనబెట్టి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడికి లబ్ధి చేకూర్చేలా వ్యవహరించడం వల్లనే నేడు రాష్ట్రంలో సాగునీటి ఎద్దడి ఏర్పడిందని విమర్శించారు. గతంలో కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ముందుచూపుతో దామరచర్లలో యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ నిర్మించారని, నాడు దానిని తీవ్రంగా విమర్శించిన కాంగ్రెస్ నాయకులకు నేడు అదే పవర్ ప్లాంట్ వెలుగులు అందిస్తోందని గుర్తుచేశారు. కేసీఆర్ హయాంలో రైతాంగానికి ఉచిత విద్యుత్, సరిపడా ఎరువులు, విత్తనాలు అందించడంతో పాటు రైతుబంధు, రైతుబీమా పథకాలతో ఆర్థిక భరోసా ఇచ్చారని తెలిపారు. కానీ ప్రస్తుత కాంగ్రెస్ తరువాయి 2లో



ప్రైవేట్ పత్తి మిల్లుల వైపు రైతులు మొగ్గు

- ప్రభుత్వ కేంద్రాల్లో కంటే ప్రైవేట్ మిల్లుల్లోనే అధిక ధర
- క్వింటాల్‌కు రూ.10వేల ధర కల్పించాలని రైతుల ఆకాంక్ష

ప్రజాపక్షం/చందంపేట : నల్గొండ జిల్లా చందంపేట మండలంలో పత్తి రైతులు ప్రైవేట్ మిల్లుల వైపు మొగ్గు చూపుతున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సిసిఐ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినప్పటికి, ప్రైవేట్ పత్తి మిల్లుల్లో అధిక ధర లభిస్తుండడంతో రైతులు అటువైపు పత్తిని తరలించేందుకు ఆసక్తి చూపుతున్నారు. ప్రభుత్వ కొనుగోలు ధర కంటే ప్రైవేట్ మిల్లుల్లో క్వింటాల్ పత్తికి ఎక్కువ ధర లభిస్తుండడమే ఇందుకు ప్రధాన కారణంగా కనిపిస్తోంది.

రూ.10వేల ధర కోసం రైతులు ఎదురుచూపులు.. ప్రస్తుతం ప్రైవేట్ పత్తి మిల్లుల్లో క్వింటాల్ పత్తికి రూ. 9వేలకు పైగా లభిస్తుందని రైతులు చెబుతున్నారు. ప్రభుత్వ కొనుగోలు ధరతో పోలిస్తే ప్రైవేట్ మిల్లుల్లో మెరుగైన ధర వస్తుండడంతో రైతులు తమ పంటను అక్కడే విక్రయించేందుకు ప్రాధాన్యత ఇస్తున్నారు. పత్తి సాగుకు పెట్టిన పెట్టుబడులు, విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, కూలీల ఖర్చులు పెరిగిన నేపథ్యంలో ప్రస్తుత ధరలు తమకు ఎంతవరకు గిట్టుబాటు అవుతాయనే ఆందోళన రైతుల్లో నెలకొంది. రాష్ట్ర ప్రభుత్వం పత్తి ధరను క్వింటాల్‌కు రూ.10వేలకు పెంచితే తమకు కొంత మేర ఆర్థిక ఉపశమనం లభిస్తుందని రైతులు ఆశిస్తున్నారు.

ఎల్ నినో ప్రభావంతో పంటపై ప్రతికూల ప్రభావం... వర్షాభావ పరిస్థితులు, ఎల్ నినో ప్రభావంతో వర్షపాతం తగ్గడం, సాగునీటి కొరత వంటి సమస్యలు రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. నీటి లభ్యత తక్కువగా ఉండడంతో కొన్ని ప్రాంతాల్లో పంట దిగుబడిపై ప్రభావం తరువాయి 2లో

జాతరపై యాదవులకే పూర్తి అధికారం



మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్, బిసి రాష్ట్ర నాయకులు వట్టె జానయ్య యాదవ్



సీనియర్ సివిల్ జడ్జి మంజుల సూర్యవర్

బాలల భద్రత అందరి బాధ్యత

క్రీడాకారిణికి ఎస్పి ఆర్థిక సహాయం

ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ : సూర్యాపేట జిల్లా నుంచి తెలంగాణ రాష్ట్రం తరపున జాతీయ స్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికైన పల్లవిని ప్రోత్సహిస్తూ సూర్యాపేట జిల్లా పోలీస్ శాఖ తరపున జిల్లా ఎస్పి కె. నరసింహా ఆర్థిక సహాయం అందజేశారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో పల్లవికి నగదు సహాయం అందించి అభినందించారు. కుడకుడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న పల్లవి 17 సంవత్సరాల బాలికల క్రికెట్ జట్టుకు తెలంగాణ రాష్ట్రం తరపున జాతీయ స్థాయి క్రీడల్లో పాల్గొనేందుకు ఎంపికైంది. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎంఎస్‌కె ప్రసాద్ క్రికెట్ అకాడమీలో శిక్షణ పొందుతున్న పల్లవి ఇటీవల నిర్వహించిన ఎంపిక ప్రక్రియలో ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపిక కావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. క్షేత్ర స్థాయిలో ప్రతిభ కలిగిన క్రీడాకారులను ప్రోత్సహించడంలో భాగంగా జిల్లా పోలీస్ శాఖ తరపున ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు. స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ రామారావు, వెల్ఫేర్ ఆర్ఎస్ఐ సాయిరాం, కోచ్‌లు ఉన్నారు.

బాలల భద్రత అందరి బాధ్యత

ప్రజాపక్షం/నకిరేకల్ : మండల పరిధిలోని నోముల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పోక్సో చట్టం, బాలల హక్కులు,బాల్య వివాహాల నివారణపై న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి కుమారి మంజుల సూర్యవర్ మాట్లాడుతూ బాలల భద్రత, గౌరవ పరిరక్షణ సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టం చేశారు. వేధింపులు లేదా అనుచిత ప్రవర్తన ఎదురైనప్పుడు మౌనంగా ఉండకుండా ఉపాధ్యాయులు, అధికారులు లేదా పెద్దలకు ధైర్యంగా ఫిర్యాదు చేయాలని సూచించారు. చట్టాలపై అవగాహన కలిగి ఉండటం ద్వారా ఆత్మరక్షణతో పాటు ఇతరుల భద్రతకు తోడ్పడవచ్చని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు మీర మనోహర్, కొండా యాదగిరి, ఎంఈవో నాగయ్య, హెచ్ఎం చలమ రాజు తదితరులు పాల్గొన్నారు.

జాతరపై యాదవులకే పూర్తి అధికారం కల్పించాలి

ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ : శ్రీలింగమంతుల స్వామి పెద్దగట్టు జాతరపై యాదవులకే పూర్తి అధికారం కల్పించాలని కోదాడ మాజీ శాసన సభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్, బిసి రాష్ట్ర నాయకులు వట్టె జానయ్య యాదవ్ అన్నారు. యాదవుల ఆరాధ్య దైవమైన శ్రీలింగమంతుల స్వామి (పెద్దగట్టు) జాతరను ప్రభుత్వం రాష్ట్ర పండుగగా ప్రకటించి, జాతర అభివృద్ధి, మౌళిక సదుపాయాలు, భక్తుల సౌకర్యాల కోసం రూ.100కోట్ల నిధులు మంజూరు చేయాలని మంగళవారం జిల్లా కేంద్రంలో తగుళ్ళ జనార్థన్ యాదవ్ అధ్యక్ష తన జరిగిన సమావేశంలో వారు హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం జాతర ప్రాముఖ్యతను గుర్తించి క్యాబినెట్ సమావేశం నిర్వహించి జాతరకు సంబంధించిన అన్ని కీలక నిర్ణయాలు, పరిపాలనా బాధ్యతలు యాదవుల చేతుల్లోనే ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. పెద్దగట్టు జాతర కేవలం ఒక ప్రాంతీయ ఉత్సవం మాత్రమే కాదని, యాదవుల ఆధ్యాత్మిక విశ్వాసాలకు, సంప్రదాయాలకు, సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక అన్నారు. ఈ కార్యక్రమంలో వజ్జె వీరయ్య యాదవ్, మతకాల చలపతి రావు యాదవ్, మద్ది శ్రీనివాస్ యాదవ్, ముద్ద బిక్షపతి యాదవ్, వల్లాల అచ్చయ్య పరంధాములు యాదవ్, నార బోయిన వెంకట్ యాదవ్, దాసరి వెంకన్న యాదవ్, మన్నె యాదగిరి యాదవ్ పాల్గొన్నారు.

ప్రైవేట్ పత్తి మిల్లుల వైపు మండల రైతుల మొగ్గు

(మొదటి పేజీ తరువాయి)

పడే పరిస్థితులు ఏర్పడ్డాయి. ప్రకృతి పరిస్థితులు అనుకూలించకపోయిన ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొని పత్తి పండించిన రైతులకు కనీస గిట్టుబాటు ధర లభిస్తేనే సాగు ఖర్చులు కొంత వరకు తిరిగి వచ్చే అవకాశం ఉంటుంది.

రైతులకు మద్దతు ధర పెంచాలి... పత్తి కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులకు మద్దతు ధర అందేలా చూడటంతో పాటు మార్కెట్‌లో లభిస్తున్న ధరలకు అనుగుణంగా కొనుగోళ్లపై ప్రభుత్వం దృష్టి సారించాలని రైతులు కోరుతున్నారు. క్వింటాల్‌కు రూ. 10వేల ధర కల్పించే అంశాన్ని పరిశీలించి పత్తి రైతులకు న్యాయం చేయాలని కోరుతున్నారు. పత్తి కొనుగోలు కేంద్రాలలో నిబంధనలు, నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా పత్తి కొనుగోళ్లు జరిగేలా చూడడంతో పాటు రైతులకు ధర విషయంతో ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని రైతులు అభిప్రాయపడుతున్నారు. పంట పండించేందుకు రైతులు పడే కష్టం ఒకవైపు, పెట్టుబడుల భారం మరోవైపు, ప్రకృతి వైఫరీత్యాలు ఇంకోవైపు ఈ పరిస్థితుల్లో రైతు కష్టాలకి తగిన ధర లభించినప్పుడే వ్యవసాయం నిలదొక్కుకుంటుంది. చందంపేట మండల పత్తి రైతుల ఆశలు నెరవేరాలంటే ప్రభుత్వం గిట్టుబాటు ధరపై సానుకూల నిర్ణయం తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

కాంగ్రెస్ పాలనలో రైతులకు గోస

(మొదటి పేజీ తరువాయి)

పాలనలో రైతులు విత్తనాలు, యూరియా బస్తాల కోసం క్యూలైన్లలో గంటల తరబడి నిలబడి అల్లాడాల్సిన దుస్థితి దాపురించిందన్నారు. యాసంగి పంటల విత్తనాల కొనుగోలు సమయంలో దుకాణాదారుల వద్ద రైతులు డిక్లరేషన్ ఫారం ఇవ్వాలంటూ ప్రభుత్వం ఆదేశించడం హేయమైన చర్య అని అన్నారు. పంటలు ఎండిపోయినా, విద్యుత్ కోతలు విధించినా ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేదని రైతుల చేత సంతకాలు తీసుకోవడం కాంగ్రెస్ సర్కారు బాధ్యతారాహిత్యానికి అద్దం పడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ పట్టభద్రులందరినీ చైతన్యవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రతీ గ్రామంలో అర్హులైన పట్టభద్రులను గుర్తించి ఓటర్లుగా నమోదు చేయించే బాధ్యతను పార్టీ నాయకులు, కార్యకర్తలు భుజాన వేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ ఎం.సి.కోటిరెడ్డి, మాజీ రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్, మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్‌రావు, తిప్పన విజయసింహారెడ్డి, స్థానిక బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి... బిఆర్ఎస్‌ను గెలిపించాలి

మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి



ప్రజాపక్షం/హాలియా: రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఓడించి తగిన బుద్ధి చెప్పేలా బీఆర్ఎస్‌ను గెలిపించాలని మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. మంగళవారం హాలియాలోని లక్ష్మీ నరసింహ ఫంక్షన్ హాల్ లో నియోజకవర్గ స్థాయి బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో మన పార్టీ కార్యకర్తలు, నాయకులు ఓటు నమోదు చేయించడంలో ముందుండాలని తెలిపారు. నియోజకవర్గంలో 15వేల ఓట్లకు గాను తొమ్మిది వేల ఓట్లు నమోదు అయ్యాయని మరో ఆరువేల ఓట్లు నమోదు చేయించాల్సి ఉందని చెప్పారు. 2006 నుంచి ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ పార్టీని గెలుస్తుందని దీనిని కొనసాగించాలని కార్యకర్తలకు ఆయన సూచనలు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను విస్మరించి ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నో ప్రజా సంక్షేమ కార్యక్రమాలను చేపట్టారని కానీ ఇప్పటి ప్రభుత్వం ఆ పథకాలను కూడా అమలు చేయక విఫలమైందన్నారు. రానున్న రోజుల్లో మన ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని కార్యకర్తలు నిరుత్సాహపడకుండా పార్టీ అభ్యున్నతికి పాటుపడాలని సూచించారు. ఈ సమావేశానికి మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ మంకెన కోటిరెడ్డి,మాజీ ఎంపీ బడుగుల లింగ యాదవ్, బూడిద బిక్షమయ్య,ఇస్లావత్ రామచంద్రనాయక్, రాకేష్ రెడ్డి, రిక్కల ఇద్రాసేనారెడ్డి, కదారి అంజయ్య యాదవ్, పార్టీ అధ్యక్షుడు కూరాకుల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉచిత దంత వైద్య శిబిరం



ప్రజాపక్షం/ మిర్యాలగూడ: లయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ 320ఈ జిల్లా గవర్నర్ కేవీ.ప్రసాద్ జన్మదినాన్ని పురస్కరించుకుని లయన్స్ క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ తరుణ ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. మంగళవారం పట్టణంలోని కేఎల్ఎన్ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో ప్రముఖ దంత వైద్యులు లయన్ కళ్యాణ్ కుమార్, లయన్ అక్షిత గౌడ్ 400 మంది విద్యార్థులకు దంతాల ఆరోగ్యంపై అవగాహన కల్పించడంతో పాటు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి చికిత్స అందించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి లయన్ చిలుకూరి బాలకృష్ణ హాజరై మాట్లాడారు. దంతాల ఆరోగ్యం శరీరంలోని అన్ని అవయవాల ఆరోగ్యానికి మూలమని తెలిపారు. ప్రతి ఒక్కరూ రసాయనాలు లేని పేస్టులను మాత్రమే వాడాలని సూచించారు. విద్యార్థులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించిన క్లబ్ సభ్యులను, వైద్యులను ఆయన అభినందించారు.సమాజ సేవలో లయన్స్ క్లబ్ ఎల్లప్పుడూ ముందుంటుందని, ఇలాంటి ఆరోగ్య శిబిరాలు విద్యార్థులకు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ చిన్నతనం నుంచే దంత పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో 17వ వార్డు కౌన్సిలర్ వెలుగు ఇందిరా నాగరాజు, 20వ వార్డు కౌన్సిలర్ దేశిడి శ్రీలేఖ శేఖర్ రెడ్డి, లక్ష్మణ్, లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ లయన్ క్యామ వెంకటేశం, క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు లయన్ అనుముల మధుసూదన్ రెడ్డి, లయన్ సాధినేని శ్రీనివాస రావు, లయన్ నేతి వెంకటేశ్వర్లు, కళాశాల కరస్పాండెంట్ లయన్ బికుమళ్ల కిరణ్ కుమార్, డైరెక్టర్ టి.హనుమంత రెడ్డి, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



ప్రజల అత్యాశే సైబర్ మోసగాళ్ళకు ఆయుధం

ఎస్పి కె.నరసింహ

ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ : ప్రజల అత్యాశను ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళ్లు ఆయుధంగా మల్చుకొని మోసాలకు పాల్పడుతున్నారని ఎస్పి కె.నరసింహా తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని శ్రీవేంకటేశ్వర డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు సైబర్ నేరాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు సైబర్ నేరాల పట్ల అప్రమత్తత, సోషల్ మీడియా వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆన్‌లైన్ ఆర్థిక లావాదేవీల సమయంలో పాటించాల్సిన భద్రతా చర్యలపై అవగాహన కల్పించారు. తక్కువ సమయంలో తక్కువ పెట్టుబడితో ఎక్కువ మొత్తంలో లాభాలు వస్తాయని ఎవరైనా ఆశ చూపితే అలాంటి మాటలను నమ్మవద్దని సూచించారు. సైబర్ మోసానికి గురైనట్లు గుర్తించిన వెంటనే ఆలస్యం చేయకుండా జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930కు ఫోన్ చేయాలన్నారు. విద్యార్థులు అవగాహన పెంపొందించుకోవడంతోపాటు తమ కుటుంబ సభ్యులు, స్నేహితులకు కూడా ఈ విషయాలపై అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సైబర్ సెక్యూరిటీ సెల్ ఇన్‌స్పెక్టర్ వెంకటయ్య, కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, సైబర్ సెక్యూరిటీ సెల్ ఇన్‌స్పెక్టర్ శివ కుమార్, ఎస్ఐ సందీప్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

టిఆర్ఎస్‌లోకి శ్రీనివాస్ గౌడ్



ప్రజాపక్షం/మోతె : మండలంలోని రాఘవాపురం ఎక్స్ రోడ్డు గ్రామానికి చెందిన మాజీ బిఆర్ఎస్ జిల్లా నాయకులు తెలంగాణ రక్షణ సేనా (టిఆర్ఎస్) అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కుందూరు దేవేందర్ రెడ్డి, కోదాడ నియోజక వర్గ ఇంచార్జి భూక్యా సంజీవ రావు నాయక్, మండల నాయకులు ధరావత్ కృష్ణ సమక్షంలో పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించినట్లు ఆయన తెలిపారు. పాంచజన్య అనేది శ్రీకృష్ణుడు యుద్ధానికి ముందు పూరించిన శంఖం లాగా ఉండే ఈ పాంచజన్యాలు అనే ముఖ్య ఉద్దేశంతో ముందుకు వెళ్తున్న కవిత ఇచ్చిన పిలుపుకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు వివరించారు. సామాజిక వర్గాల ప్రకారం అందరికి సమానంగా అభివృద్ధి సంక్షేమ ఫలితాలు సమానత్వం ఉండాలనేదే తెలంగాణ రక్షణ సేన పార్టీ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. పార్టీలో చేరిన వారిలో నాయకులు బొర్రాజు రాములు యాదవ్, మద్ది శాంతమ్మ, మాజీ ఎంపిటిసి బానోత్ మధు నాయక్, ఆటో యూనియన్ అధ్యక్షుడు పాలకురి శ్రీనివాస్ గౌడ్, కుంచం శ్రీహరి, కారింగుల కిరణ్ గౌడ్, షేక్ ఖాన్ పాల్గొన్నారు.

చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ : విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని ఎంఈఓ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన పిఎంశ్రీ జిల్లాస్థాయి కబడ్డీ, వాలీబాల్ టోర్నమెంట్‌కు వారు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. క్రీడలు విద్యార్థుల్లో శారీరక దృఢత్వంతోపాటు క్రమశిక్షణ, ఐకమత్యం, పట్టుదల, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంఓ హరికృష్ణ, హెచ్ఎం గోలి పద్మ, ఆంధ్రయ్య, కిరణ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.



ప్రతి నీటి చుక్కనూ ఒడిసి పడదాం

ప్రజాపక్షం/గుండాల: వానలు కురిసినప్పుడు నీటి విలువ లను గుర్తించలేకపోతే ఎండలు ముదిరినప్పుడు చుక్క నీటి కోసం అల్లాడాల్సిన పరిస్థితి తప్పదు. గ్రామీణ ప్రాంతా లలో తాగు నీటికి ఇబ్బందులు కలుగకుండా ఇప్పటి నుండే ముందస్తు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైన ఉంది. ఇప్ప టికే దేశ వ్యాప్తంగా ఎల్‌నినో ప్రభావం తీవ్రస్థాయిలో ఉండ దంతో ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు పడాల్సిన పరిస్థి తిని తెచ్చుకోకుండా ఉన్న నీటినినే పొదుపుగా వాడుకుండా నీటి వృధాను అరికట్టాలి. ముసుముందు ఎండా కాలం కావడం ఎండల తీవ్రంగా ఉండే పరిస్థితుల దృష్ట్యా చెరు వులు, కుంటలలోని నీటి వనరులను సాధ్యమైనంత వరకు నిల్వ ఉంచేలా అధికారులు ప్రణాళికలు రూపొందించాలి. అధికారులు నీటి వనరుల స్థితిగతులను అంచనా వేసి నీటి కొరత ఏర్పడే ప్రాంతాలను గుర్తించి అవసరమైన చోట ప్రత్యా మ్నాయ తాగునీటి వనరులను ఏర్పాటు చేయాలి.

రేషన్ డీలర్లకు రూ.5 వేల గౌరవేతనం ఇవ్వాలి

పారేపల్లి నాగరాజు

ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ : రేషన్ డీలర్లకు ఐదు వేల రూపాయలు గౌరవేతనం ఇచ్చి క్వింటాలుకు మూడు వేల క మిషన్ అమలు చేయాలని రేషన్ డీలర్ల సంఘం జిల్లా అధ్య క్షుడు పారేపల్లి నాగరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రేషన్ డీలర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళ వారం డీలర్ల సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ గా జిల్లా కలెక్టరేట్ కు చేరుకొని అనంతరం అనంతరం ఏవో కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు నాగరాజు మాట్లాడుతూ జిల్లాలో రేషన్ డీలర్లు ఎదుర్కొంటున్న సమస్య లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కోరారు.ప్రభుత్వ మేనిఫస్టోలో ప్రకటించిన హామీల మేరకు రేషన్ డీలర్లకు గౌరవ వేతనం, కమిషన్ పెంపు అమలు చేయాలని నాయ కులు విజ్ఞప్తి చేశారు. అలాగే రేషన్ దుకాణాల వరకు సరుకు లను ఉచితంగా రవాణా చేసే సౌకర్యాన్ని కల్పించాలని,ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో అమలవుతున్న విధానాన్ని పరిశీలించి తెలం గాణలోనూ అమలు చేయాలన్నారు.గోదాముల నుంచి రేషన్ దుకాణాలకు సరఫరా చేసే బియ్యాన్ని ఖచ్చితమైన తూకంతో అందించాలని, సరఫరాలో తూకం వ్యత్యాసాలు లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్ర మంలో డీలర్ల సంఘం నాయకులు కోటగిరి సూర్యనారా యణ.పగిళ్ళ వెంకటేశ్వర్లు. వేణుగోపాల్ రావు,కొర్ర శంకర్ నాయక్,పి.సత్తిరెడ్డి,కారే శ్రీనివాస్, మట్టయ్య, శ్రీనివాస్ రెడ్డి,జానయ్య,యాదయ్య, తదితరులు ఉన్నారు.

యుటిఎఫ్ మహాసభల గోడ పత్రిక ఆవిష్కరణ



ప్రజాపక్షం/చిట్యాల: టిఎస్ యుటిఎఫ్ నల్లగొండ జిల్లా మహాసభలకు సంబంధించిన గోడ పత్రికను నల్లగొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటి కేంద్రంలో మంగళవారం మండల విద్యాధికారి సైదానాయక్, పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపా ధ్యాయురాలు బి సుశీల చేతుల మీదుగా నాయకులు ఆవిష్క రించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కార్యదర్శి బడుగు అరుణ పాల్గొని మాట్లాడుతూ డిసెంబర్ 1, 2 తేదీ లలో జిల్లాలోని కట్టంగూర్ మండల కేంద్రంలో జిల్లా 7వ మహాసభలు జరుగనున్నాయని తెలిపారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం , విద్యారంగ అభివృద్ధి, ఉపాధ్యాయుల హక్కుల సాధనలో సంఘం మహాసభలు కీలకమని అన్నారు. ఛలో కట్టంగూర్ నినాదంతో ఉపాధ్యాయ లోకం తరలిరావా లని అరుణ కోరారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు ఏశమళ్ల నాగయ్య, గడగోజు నతీష్, నాయకులు సాదిక్, జానకి, సరళ, కవిత, సౌమ్య, ఇందిర, అరుణ, రఘు తదితరులు పాల్గొన్నారు.

రైస్ మిల్లుల్లో వే బ్రిడ్జి కాంటాలను తనిఖీ చేయాలి

ప్రజాపక్షం/ మిర్యాలగూడ:మిర్యాలగూడ పట్టణం, మం డల పరిధిలోని అన్ని రైస్ మిల్లుల్లో ఉన్న వే బ్రిడ్జి కాంటాలను సంబంధిత శాఖాధికారులు తక్షణమే క్షేత్రస్థాయిలో తనిఖీలు చేపట్టాలని బిసి యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ కోరారు. మంగళవారం మిర్యాలగూడ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడా రు. ఆరుగాలం కష్టపడి రాత్రింబవళ్లు తిండి నిద్ర మానేసి పం టలను కాపాడుకున్న రైతులు తమ ధాన్యాన్ని విక్రయించేం దు కు రైస్ మిల్లులకు తీసుకొస్తున్నారని తెలిపారు. అయితే మిల్లుల్లో ఉన్న వే బ్రిడ్జి కాంటాలు సక్రమంగా పనిచేస్తున్నా యా లేదా, తూకాల్లో ఏమైనా తేడాలు వస్తున్నాయా అని అన్నదాతల్లో ఎన్నో అనుమానాలు ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజకూ తగిన మద్దతు ధర, న్యాయం జరిగేలా సంబంధిత అధికా రులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రైతులకు పూర్తి స్థాయిలో న్యాయం జరిగేలా మిల్లుల్లోని తూకం



కాంటాలపై అధికారులు నిరంతర పర్యవేక్షణ కొనసాగించా లని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించిన మిల్లు యాజ మాన్యాలపై చట్టరీత్యా కఠినమైన చర్యలు తీసుకుని కష్టపడిన రైతులకు తగిన న్యాయం చేయాలని సంబంధిత అధికారు లను కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం జిల్లా నాయకులు సిద్ధం రాజు, నియోజకవర్గ నాయకులు మునగల శైలేందర్, పట్టణ కన్వీనర్ పట్టేటి రమేష్, పట్టణ నాయకులు లక్ష్మణ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనులతో జల వనరుల పరిరక్షణ: ఎంపిడిఒ



ప్రజాపక్షం/ మిర్యాలగూడ: గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలకు నిరంతర పని కల్పించడంతో పాటు భూగర్భ జలమట్టాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నా మని ఎంపిడిఒ శేషగిరి శర్మ తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని వాటర్ ట్యాంక్ తండా, కురియా తండా, కుంటకిందితండా గ్రామాల్లో వివిజి రాంజీ పనులపై ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాటర్ ట్యాంక్ తండా, కురియా తండా, కుంటకింది తండా గ్రామాల్లో వివిజి రాంజీ పనులను ప్రతిరోజూ కనీసం 50 మంది జాబ్ కార్డుదారులతో నిర్వ హించాలని సూచించారు. చిన్న గ్రామాల్లో కనీసం 50 మంది కూలీలకు, పెద్ద గ్రామాల్లో కనీసం 100 మందికి తక్కువ కాకుండా వివిజి రాంజీ, జలసిరి పనులు కల్పించేలా సర్పం చులు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రపంచవ్యాప్తంగా వస్తున్న మార్పులు, ఎల్ నినో ప్రభావం వలన ఉష్ణోగ్రతలు విపరీ తంగా పెరిగి భూగర్భ నీటిమట్టాలు తీవ్రంగా అడుగంటిపో తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. జలసిరి కార్యక్ర మంలో భాగంగా ఇంకుడు గుంత లేని ప్రతి ఇంట్లో వెంటనే ఇంకుడు గుంతలు తవ్వుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. గ్రామాల లోపల మురుగునీరు రోడ్లపైకి రాకుండా కమ్యూ నిటీ సోక్ పిట్‌లను ఏర్పాటు చేసుకోవాలని కోరారు. బోర్వె ల్స్‌లో నీటిమట్టం తగ్గకుండా బోర్ చుట్టూ రీఛార్జ్ ఇంకుడు గుంతలను తవ్వాలని, ఆర్‌సిసి ఇళ్లపై కురిసిన వర్షపు నీరు వృథా కాకుండా రూఫ్ టాప్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్లు నిర్మించుకోవాలని వివరించారు. రైతులు తమ పొలాల్లో ఫామ్ పాండ్లు తవ్వుకోవడం ద్వారా తీగజాతి పంటలను సాగు చేసుకోవడంతో పాటు చేప పిల్లలను పెంచుకోవడానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఈ నిర్మా ణాలన్నింటి వల్ల భూగర్భంలో నీటి నిల్వలు పెరిగి భవిష్య త్తులో తాగునీరు, సాగునీటి ఎద్దడి తప్పుతుందని పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో ఎపిఒ సూర్యనాయక్, ఇసి కళా వతి, పంచాయతీ కార్యదర్శులు జ్యోతి, రామకృష్ణ, రవీందర్ రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్లు వరలక్ష్మి, లింగయ్య, మేట్లు, ప్రతిని ధులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని సిఎంకు లేఖలు



ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్ : ఏళ్ల తరబడి కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ పద్ధతుల్లో పనిచేస్తున్నా ఉద్యోగ భద్రత లేకపోవడం, వేతనాల్లో అన్యాయం జరుగుతోందని ఎన్ హెచ్ ఎం ఉద్యో గులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల సమ స్యలు పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టరేట్ కార్యా లయం ఎదుట చేపట్టిన నిరవధిక సమ్మె మంగళవారం 15వ రోజుకు చేరుకుంది.ఈ సందర్భంగా ఉద్యోగులు తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కి పోస్ట్ కార్డు ఉత్తరాలను రాశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్ఎంహెచ్ ఉద్యోగులు ప్రజారోగ్య పరిరక్ష ణలో కీలక పాత్ర పోషిస్తున్న జాతీయ ఆరోగ్య మిషన్ ఉద్యోగులు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం సమ్మె బాట పట్టడం జరిగిందని తెలిపారు. ఏళ్ల తరబడి కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ పద్ధతుల్లో పనిచేస్తున్నా ఉద్యోగ భద్రత లేకపో వడం, వేతనాల్లో అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు మైక్రోబ యాలజిస్ట్ ఉపేందర్, డాక్టర్ ప్రియాంక,డాక్టర్ రాంబాబు,డ్రై దయానంద్,డాక్టర్ రమేష్, ఆడియాలజిస్టులు అనిల్, సంతోష్, డాక్టర్ వెంకటేశం,ల్యాబ్ టెక్నీషన్ సురేష్ ఎంఎల్ హెచ్‌పీ మౌనిక,డెంటల్ టెక్నీషియన్ శ్రీనివాస్, ఫీజియోథెర పీస్ట్ సైదయ్య, ఏ ఎన్ ఎం ఎస్ తో పాటు పలువురు ఉద్యో గులు పాల్గొన్నారు.

విద్యార్థులలో లోపాలను ప్రాథమిక దశలోనే గుర్తించాలి

మండల విద్యాశాఖాధికారి సైదానాయక్

ప్రజాపక్షం/చిట్యాల: పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులలో శారీరకంగా, మానసికంగా ఉన్న లోపాలను ప్రాథమిక దశ లోనే గుర్తించాలని నల్లగొండ జిల్లా చిట్యాల మండల విద్యా శాఖాదికారి సైదానాయక్ అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల ప్రధానోపా ధ్యాయులకు మంగళవారం జరిగిన వైకల్యాల ప్రాథమిక గుర్తింపు కోసం సమగ్ర స్క్రీనింగ్ సాధనం పై జరిగిన అవగా హన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రత్యేక అవసరాలు కిగిన విద్యార్థులను ప్రాథమిక స్థాయిలో గుర్తిం చడం, వారికి అవసరమైన సహాయ సహకారాలు అందిం చడం, సమ్మిళిత విద్యను ప్రోత్సహించడం వంటి అంశాలలో



ఈ సాధనం ఉపయోగకరంగా ఉంటుందన్నారు. పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కార్యక్రమ ఉద్దేశాలను అర్థం చేసు కుని విద్యార్థుల అవసరాలను గుర్తించడంలో బాధ్యతాయు తంగా వ్యవహరించాలని సైదానాయక్ సూచించారు. ఈ కా ర్యక్రమంలో పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు బి సుశీల శిక్షకులు కిరణ్, గీత, సౌమ్య పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన

ప్రజాపక్షం/కొండమల్లేపల్లి:ఎల్ నినో ప్రభా వం దృష్ట్యా ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు మంగళవారం మండల కేంద్రంలో ని రైతు వేదికలో మండల వ్యవసాయ అధికా రి జానకి రాములు ఒఇఒలతో కలిసి అవగా హన కల్పించారు. రైతులు ఎల్ నినో దృష్టిలో ఉంచుకొని వరి సాగు చేయకుండా నువులు, ఉలవలు, మినుములు వంటి ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధి కారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

సాగునీరు అందించడమే రాజగోపాల్ రెడ్డి లక్ష్యం



ప్రజాపక్షం/మునుగోడు :మునుగోడు ప్రాం తానికి సాగునీరు అందించడమే లక్ష్యంగా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపా ల్ రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నాడని చం దూరు మార్కెట్ కమిటీ చైర్మన్ దోటి నారాయ ణ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమన పల్లి సైదులు అన్నారు. మంగళవారం మం డల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శివన్న గూడెం ప్రాజెక్టుకు కృష్ణా జలాల సర ఫరాకు అనుమతి తెచ్చిన సందర్భంగా ఎ మ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చిత్రప టానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్ర మంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు బూడిద లింగయ్య యాదవ్, కాంగ్రెస్ మండల ఉపా ధ్యక్షుడు పాలకూరి యాదయ్య గౌడ్, జిల్లా ఎస్సి ఎస్టి విజిలెన్స్, మానేటరీ కమిటీ స భ్యులు జంగిలి నాగరాజు, వ్యవసాయ మా ర్కెట్ డైరెక్టర్ కుంభం చెన్నారెడ్డి, వివిధ గ్రా మాల సర్పంచులు చీమల రాజు,దాసరి గోవ ర్ధన్, మాధగోని రాజేష్ గౌడ్, మిర్యాల వెంకన్న, ముచ్చపోతుల శ్రీను,ఎండి అన్వర్, తాటికొండ సైదులు, పోలగొని ప్రకాష్,పాల కూరి మహేష్, బెల్లి పూర్ణ యాదవ్, తదిత రులు పాల్గొన్నారు.

విద్యార్థులకు యూనిఫాంల అందజేత

ప్రజాపక్షం/చిట్యాల: నల్లగొండ జిల్లా చి ట్యాల మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులకు ప్రభుత్వం ఉ చితంగా అందజేస్తున్న ఏకరూప దుస్తులు, షూస్ పంపిణీ కార్యక్రమాలు కొనసాగుతూనే ఉన్నాయి. మండలంలోని ఏపూర్, చిన్నకా పర్తి, గుండ్రాంపల్లి గ్రామాలలో విద్యార్థులకు మంగళవారం దుస్తులను పంపిణీ చేశారు. ఏ పూర్ పాఠశాలలో సమ్మేటివ్ అసెస్‌మెంట్ 1 పరీక్షలలో మంచి మార్కులు సాధించిన వి ద్యార్థులకు గుండ్రాంపల్లి జిల్లా పరిషత్ ఉ న్నత పాఠశాల పూర్వ విద్యార్థి ఏళ్ళ రవిందర్ తమ యొక్క భారతీ చిల్ట్రన్ ఫౌండేషన్ ద్వారా బహుమతులను అందజేశారు. ఈ కార్యక్ర మాలలో ఏపూర్, చిన్నకాపర్తి, గుండ్రాంపల్లి గ్రామ సర్పంచ్‌లు పాలెం మహేష్, ఆవుల సుందరయ్య, బత్తుల లక్ష్మి ప్రసన్న నర్సిం హ్మా, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయు లు మార్యాద అశోక్, హేమలత తదితరులు పాల్గొన్నారు.

విబిజిరాంజీ పనుల పరిశీలన



ప్రజాపక్షం/నడిగూడెం: మండలంలోని వల్లాపురం, సిరిపురం, నడిగూడెం, బృందావనపురం, వేణుగోపాలపురం గ్రామాల్లో విబిజిరాంజీ పథకం కింద చేపట్టిన పనులను జడ్పీ సిఈఓ శిరీష మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా చేయాత పెన్షన్ ధృవీకరణ విధానాన్ని పరిశీలించారు. అధికారులు చేపట్టే పనుల పురోగతి, నాణ్యత అమలు తీరును క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. పథకం ద్వారా చేపట్టిన పనుల వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ మల్సూర్ నాయక్, ఎంపిఓ టి. ఆంజనేయులు, గ్రామ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఉపాధి కార్మికులు పాల్గొన్నారు.

అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం



ప్రజాపక్షం/హుజూర్‌నగర్ : పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయంగా నిలుస్తాయని హుజూర్‌నగర్ సిఐ జి. చరమంద రాజు అన్నారు. మంగళవారం పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా పట్టణంలో ఎస్ఐ నరేష్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. శాంతిభద్రతల పట్ల పోలీసులుకున్న నిబద్ధతను, అమరుల పట్ల ఉన్న గౌరవాన్ని చాటిచెప్పిన ఈ బైక్ ర్యాలీ స్థానికులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో శాంతియుత వాతావరణాన్ని కాపాడేందుకు, ప్రజల భద్రత కోసం తమ అమూల్యమైన ప్రాణాలను త్యాగం చేసిన పోలీసు అమరవీరుల సేవలు వెలకట్టలేనివన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

మహిళా సమాఖ్య భవనాన్ని త్వరగా పూర్తి చేయాలి



ప్రజాపక్షం/అర్వపల్లి : మహిళా సమాఖ్య భవనాన్ని త్వరగా పూర్తి చేయాలని సర్పంచ్ కర్నాటి వెంకన్న అన్నారు. మంగళవారం మండలంలోని రామన్నగూడెం గ్రామంలో గ్రామ మహిళా సమాఖ్య భవన నిర్మాణ పనులను ఆయన శంఖుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ లింగంపల్లి రవీందర్, పంచాయితీ కార్యదర్శి సుధాకర్, వార్డు సభ్యులు మాగి మీనాక్షి, మర్రి లతీఫ్, గంట రవి, తవిటి శారద నాగరాజు, ముధావత్ తనేష్, స్రవంతి పాల్గొన్నారు.

ఐఎఎల్ సభ్యత్వ నమోదు వేగవంతం



ఐఎఎల్ జిల్లా అధ్యక్షులు బొమ్మగాని శ్రీనివాస్

ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ : జిల్లా వ్యాప్తంగా ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ (ఐఎఎల్) సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని ఐఎఎల్ జిల్లా అధ్యక్షులు బొమ్మగాని శ్రీనివాస్ పిలుపునిచ్చారు. న్యాయవాదుల సమస్యల పరిష్కారం, హక్కుల పరిరక్షణ, న్యాయవాదుల సంక్షేమం కోసం సంఘాన్ని మరింత బలోపేతం చేయాలన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కోర్టు ఆవరణలో నిర్వహించిన జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలోని న్యాయవాదులను సంఘంలో భాగస్వాములను చేస్తూ సభ్యత్వ నమోదు ప్రక్రియను విస్తృతంగా చేపట్టాలని సమావేశం తీర్మానించింది. అలాగే, కోదాడలో ఐఎఎల్ రాష్ట్ర కౌన్సిల్ సమావేశంతోపాటు న్యాయవాదుల సెమినార్ నిర్వహించాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమాల ద్వారా న్యాయవాదుల ఎదుర్కొంటున్న సమస్యలు, వృత్తిపరమైన సవాళ్లు, న్యాయవాదుల రక్షణ చట్టం ఆవశ్యకత, సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలపై చర్చించేందుకు ప్రణాళిక రూపొందించాలని సమావేశం నిర్ణయించినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఐఎఎల్ కార్యకలాపాలను విస్తరించి, న్యాయవాదుల సమస్యలపై సమిష్టిగా పోరాడేందుకు కార్యాచరణ చేపట్టాలని నిర్ణయించినట్లు చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి తోగటి మురళి, గౌరవ అధ్యక్షులు నాతి సవేందర్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి సత్యనారాయణ, ఉపాధ్యక్షులు గట్ల నరసింహారావు, కంచర్ల సతీష్ కుమార్, సెక్రటరీ దొరపెల్లి రమేష్, సీనియర్ నాయకులు పెండెం వాణి, యరగాని వెంకటేశ్వర్లు, దయాకర్ రావు పాల్గొన్నారు.

ఎల్ నినో ప్రభావంపై రైతులు ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి

ప్రజాపక్షం/అర్వపల్లి : ఎల్ నినో దృష్ట్యా ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని కెవికె శాస్త్రవేత్త ఆదర్శ్ అన్నారు. మండలంలోని బొల్లంపల్లి గ్రామంలో కేత్ బచావో అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఎల్‌నినో ప్రభావం, రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగు, వరి పంట వ్యర్థాలను తగలబెట్టడం వల్ల నేల తల్లికి, పర్యావరణానికి తీవ్ర నష్టంపై రైతులకు అవగాహన కల్పించారు. వరి కొయ్యలను తగలబెట్టడం వల్ల నేలలో ఉండే రసాయన, భౌతిక, జీవ లక్షణాలు దెబ్బతింటాయని, మిత్ర పురుగులు నాశనమై నేల సారం క్షీణిస్తుందని హెచ్చరించారు. పొగ వల్ల పర్యావరణ కాలుష్యం పెరిగి ప్రజారోగ్యానికి హాని కలుగుతుందన్నారు. కొయ్యలను తగలబెట్టకుండా రోటోవేటర్ లేదా మల్చర్ సాయంతో నేలలో కలియదున్నడం వల్ల భూమిలో సేంద్రీయ పదార్థం పెరిగి నేల సారవంతమవుతుందని తెలిపారు. మండల వ్యవసాయ అధికారి పెందోట గణేష్ మాట్లాడుతూ తక్కువ నీటితో ఎక్కువ దిగుబడినిచ్చే ఆరుతడి పంటలు, విత్తన పత్తి, ప్రత్యామ్నాయ



రకాలను ఎంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వీరాంజనేయులు, గ్రామ పంచాయితీ కార్యదర్శి వరలక్ష్మి , క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి నేరెళ్ల సత్యం, డిసిస్ వాలంటీర్ చిరంజీవి, ఫీల్డ్ అసిస్టెంట్ చంద్రు, స్థానిక రైతులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటే కీలక ఆయుధం



ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ : ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటే కీలక ఆయుధమని పట్టభద్రులంతా తమ ఓటు నమోదు చేసుకొని ఎన్నికల ప్రక్రియలో క్రియాశీలక పాత్ర పోషించాలని తెలంగాణ జనసమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు, సూర్యాపేట నియోజక వర్గ ఇంచార్జి ధర్మార్జున్ పట్ట భద్రులను కోరారు. మంగళవారం తెలంగాణ జన సమితి కార్యాలయంలో విద్యార్థి యువజన సమితి సంయుక్తంగా ఏర్పాటు చేసిన ఎమ్మెల్సీ ఓటర్ ఎన్‌రోల్‌మెంట్ హెల్ప్‌డెస్క్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఒకవైపు ఇప్పటికే సర్ పేరుతో దేశంలో తమను విభేదిస్తున్న సమూహాల ఓట్లను తొలగిస్తున్నారని దేశంలో 13కోట్ల ఓట్లు తెలంగాణ రాష్ట్రంలో లక్ష లాది ఓట్లు తొలగిస్తున్నారని ఎన్నికల కమీషన్ కేంద్రంలోని బిజెపి కలిసి ఈ కుట్రకు తెగపడ్డాయని విమర్శించారు. ఇంట్లో ఎలుకలు ఉన్నాయని ఇల్లును తగలబెట్టుకోము అలానే అవినీతి రాజకీయ నాయకులు ఉన్నారని మనం ఎన్నికలకు దూరంగా ఉండకూడదని అందరూ ఓటు నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గట్ల రమాశంకర్, యువజన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు నారబోయిన కిరణ్ ముదిరాజ్, పార్టీ జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్ గౌడ్, నాయకులు వినయ్, వెంకట్‌రెడ్డి, సతీష్, హరీష్, మునీష్, నాగేందర్, వెంకన్న పాల్గొన్నారు.

ఆర్‌టిసి కార్మికులపై దాడులు అరికట్టాలి



ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ : ప్రయాణికుల సంక్షేమమే ధ్యేయంగా, ప్రజలకు సురక్షిత మైన రవాణా సేవలు అందించేందుకు నిరంతరం కృషి చేస్తున్న ఆర్‌టిసి కార్మికులు, కండక్టర్లు, డ్రైవర్లపై ప్రయాణికులు దాడులు రోజురోజుకు పెరిగిపోతుండడం ఆందోళనకరమని ఆర్‌టిసి కార్మిక సంఘాల నాయకులు అన్నారు. ఈ దాడులను తక్షణమే అరికట్టేందుకు ప్రభుత్వం, ఆర్‌టిసి యాజమాన్యం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మంగళవారం జిల్లా కేంద్రంలోని డిపోలో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం నిర్వహించారు. మణుగూరు డిపో కండక్టర్ ప్రవళికపై దాడికి పాల్పడిన వారిని వెంటనే చట్టప్రకారం కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌డబ్లు ఒఫ్ రాష్ట్ర కార్యదర్శి బత్తుల సుధాకర్, టిడబ్లుయు రాష్ట్ర కార్యదర్శి సుంకరి శ్రీనివాస్, టిఎంయు, టిడబ్లుయు, ఎస్‌డబ్లుఎఫ్ డిపో కార్యదర్శులు లచ్చయ్య, భాస్కర్, ఏర్పుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి

ప్రజాపక్షం/హుజూర్‌నగర్: నేటి ఆధునిక కాలంలో రోజురోజుకు పెరిగిపోతున్న సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని ఎస్ఐ హనుమాన్ నాయక్ అన్నారు. మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆన్‌లైన్ ఆర్థిక మోసాలు, లోన్ యాప్‌ల వేధింపులు ఇటీవల కాలంలో ఎక్కువ అవుతున్నాయన్నారు. డిజిటల్ అరెస్ట్, ఫిషింగ్ లింక్‌లు, సోషల్ మీడియా భద్రతపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులు ఆటపాటల్లోనూ రాణించాలి



ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్: విద్యార్థులు చదువుతోపాటు ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ రాణించాలని ఏఎంఓ హరికృష్ణ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని బాలభవన్‌లో ఆర్ట్, డాన్స్, మ్యూజిక్, క్రాఫ్ట్ తదితర విభాగాల్లో జిల్లా స్థాయి పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు ఇలాంటి పోటీలు ఎంతగానో దోహదపడుతాయని తెలిపారు. జిల్లాస్థాయిలో నిర్వహిస్తున్న ఈ పోటీల్లో 31 టీమ్‌ల నుంచి ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచిన వారు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో బాలభవన్ సూపరింటెండెంట్ బండి రాధాకృష్ణారెడ్డి, వెంకటేశ్వర్లు, శ్రావణ్ కుమార్, నాగరాణి, కవిత పాల్గొన్నారు.

మంత్రి చిత్రపటానికి పాలాభిషేకం



ప్రజాపక్షం/నేరేడుచర్ల: మండలంలోని సోమవరం గ్రామంలో సర్పంచుల ఫోరం అధ్యక్షుడు, సోమవరం సర్పంచ్ షేక్ రహీముద్దీన్ ఆధ్వర్యంలో మంగళవారం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమవరం నుండి తక్కెళ్లపాడు వరకు రూ.4.80 కోట్లు, సోమవారం నుండి ఉట్లపల్లి వరకు రూ.2.70కోట్లు మొత్తం రూ. 7.50కోట్ల వ్యయంతో బిటి రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయించిన మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి సహకారం తో గ్రామంలో సంక్షేమ పథకాలు, అభివృద్ధి పెద్దఎత్తున జరుగుతుందన్నారు. నేరేడుచర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిన వెంకట్ రెడ్డి సహకారంతో రోడ్లకు నిధులు మంజూరు కావడం పట్ల గ్రామ రైతులు, నాయకులు, గ్రామవాసులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సూర్యాపేటను కరువు ప్రాంతంగా ప్రకటించాలని వినతి

ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్: ఎల్ నినో ప్రభావంతో ఏర్పడిన వర్షాభావ పరిస్థితుల వల్ల పంటలు ఎండిపోయి జిల్లా వ్యాప్తంగా దారుణమైన కరువు పరిస్థితులు నెలకొని అటు రైతులు ఇటు ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించాలని కోరుతూ సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లో డిఆర్ఓ ప్రేమ్‌రాజ్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం సూర్యాపేట జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించి రూ.2వేల కోట్లు స్పెషల్ కార్పస్ ఫండ్ మంజూరి చేయాల



న్నారు. పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.30వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిఓడబ్లు జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర అఖిల్ కుమార్, రైతు సంఘం నాయకులు సంగెం లింగన్న, పరెడ్డి శోభన్ రెడ్డి, మారయ్య పాల్గొన్నారు.

ఫీడర్ ఛానల్ పనులను పరిశీలించిన అధికారులు



ప్రజాపక్షం/నూతనకల్ : మండలంలోని రామలింగాపురం గ్రామంలో విబిజిరాంజీ పథకం కింద జరుగుతున్న ఫీడర్ ఛానల్ పనులను మంగళవారం మండల అధికారులు పరిశీలించారు. జరుగుతున్న పనుల పురోగతిని పరిశీలించి నిబంధనల ప్రకారం పనులను పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ఎంఏ భారతి, ఎంపిడిఓ సునీత, సర్పంచ్ మహేశ్వరం మల్లికార్జున్, పంచాయితీ కార్యదర్శి శర్మ, టివి స్వరూప, ఎఫ్ఏ లింగయ్య పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పని చేయాలి

ప్రజాపక్షం/త్రిపురారం: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కలిసికట్టుగా పని చేయాలని త్రిపురారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అల్లంపల్లి జానయ్య అన్నారు. మంగళవారం మండలంలోని పలుకు తండ, రాగడప, లచ్చ తండ,కుంకుడు చెట్టు తండ,గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టబద్రుల ఓటర్ నమోదు పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భాస్కర్ నాయక్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు ముదుమల్ల బుచ్చిరెడ్డి, మాజీ ఎంపీపీ సలహాదారుడు అనుముల శ్రీనివాసరెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ మర్ల చంద్రా రెడ్డి, కసిరెడ్డి నరేష్, డ్రివ్ వెంకట్ రెడ్డి, అనిల్ , అనంత రెడ్డి,వీరయ్య, మజ్జిగపు(శ్రీనివాస్ రెడ్డి, బొల్లంవెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతం పెంచాలి- ఎంఈఓ ధర్మానాయక్

ప్రజాపక్షం/ మిర్యాలగూడ: ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచేందుకు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించి కృషి చేయాలని మండల విద్యాధికారి డి.ధర్మానాయక్ కోరారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సమావేశం ఎంఈఓ ధర్మానాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రసస్తూ యాప్ ద్వారా ఆన్‌లైన్ చేసే విధానంపై ప్రధానోపాధ్యాయులకు అవగాహన కల్పించారు.అనంతరం పాఠశాలల్లో విద్యార్థుల అభ్యసన స్థాయి మెరుగుదలకు సంబంధించి ఈపీ, జీపీ, ఏఎక్స్ఎల్, ఎఫ్ఎల్ఎన్, ఎస్ఏ1 అంశాలపై చర్చించారు. పాఠశాలల ఆవరణ పరిశుభ్రతతో పాటు ఈవేస్ట్, తడి, పొడి, ఎలక్ట్రానిక్స్ మరియు మెడికల్స్ వ్యర్థాల సమర్థ నిర్వహణ కార్యక్రమాలను పక్కాగా అమలు చేయాలని సూచించారు. విద్యా ప్రమాణాల పెంపునకు ఉపాధ్యాయులందరూ సమన్వయంతో ముందుకు సాగాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఏ.కరుణాకర్ రెడ్డి, వడ్డే రాజు, పి.వెంకట్ రెడ్డి, జి.గోపయ్య, జి.పరమేష్, బి.భిక్షపతి, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రంజిత, బీసీ గురుకుల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ సరిత, నిరంజన్, ఎల్‌టీవీ బ్రహ్మచారి, ఐఆర్‌టీ మరియు ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

వసతి గృహంలోని విద్యార్థుల సంక్షేమానికి పెద్దపీట

ప్రజాపక్షం/నూతనకల్ : రాష్ట్ర ప్రభుత్వం వసతి గృహాలలోని విద్యార్థుల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని ఏబిసిడిఓ సూర్యాపేట డివిజన్ అధికారి ఉపేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని బిసి వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి మాట్లాడారు. వసతి గృహంలోని విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు. విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని వార్డెన్‌కు తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ జ్యోతి, సిబ్బంది పాల్గొన్నారు.

పంటలు ఎండడానికి అధికారుల నిర్లక్ష్యమే కారణం...



ప్రజాపక్షం/డిండి: డిండి ఆయకట్టు రైతులు రైతుల పంటలు ఎండిపోవడానికి ప్రధాన కారణం అధికారుల నిర్లక్ష్యమేనని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎండి. మైనోద్దిన్ అన్నారు.మంగళవారం ఆయన మాట్లాడుతూ నీటిని పొదుపుగా వాడే సమయంలో మొదట నీళ్లు విడిచిన నెల రోజుల్లో అధికారులు నీటిని కట్టడి చేయడంలో పూర్తిగా విఫలమయ్యారు. వృధాగా నీటిని పోనిచ్చారని, 25 ఫీట్ల నీళ్లు ప్రాజెక్టులో ఉన్నప్పుడే రైతుల పంటలు పండాయని ప్రాజెక్టులో సరిపడే నీరు 35 అడుగుల మేర ఉన్నప్పుడు నీళ్లు వదలకుండా రైతుల పంటలను ఎండబెట్టారని అన్నారు. అధికారుల పర్యావేక్షణ లోపం కారణంగానే పంటలు ఎండిపోయాయని, ప్రస్తుత పొట్ట దశలో పంటలు ఉన్నాయని ప్రాజెక్టు తూం ఎదుట ఉన్న షీల్ట్ తీయడం ద్వారాపండాయని ప్రస్తుతం ప్రాజెక్టుకు ఈఈ, డిఈలు, ఏఈలు, సూపర్‌వైజర్లు,లష్కర్‌లు సరిపడా సిబ్బంది ఉన్నా పంటలను కాపాడలేని పరిస్థితి నెలకొందని పంటలు ఎండిపోవడానికి ప్రధాన కారణం అధికారుల నిర్లక్ష్యమేనని మైనోద్దిన్ అన్నారు. ప్రాజెక్టు కాల్వలు, తూములు మరమ్మతులు చేయాలని అప్పుడే నీరు వృధా కాకుండా ఉంటుందని రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులను సమీకరించి ఉద్యమాలు చేపడతామని మైనోద్దిన్ అన్నారు.

తాగునీటి ఎద్దడి నివారణకు వేముల వీరేశం కృషి అభినందనీయం

ప్రజాపక్షం/నకిరేకల్ : నకిరేకల్, కేతేపల్లి మండలాల్లో ప్రస్తుతం నెలకొన్న తాగునీటి ఇబ్బందులను తొలగించేందుకు ప్రభుత్వ విప్ స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం ఐటి పాముల రిజర్వాయర్ నుండి ఎస్ఎల్‌బిసి కాలువల ద్వారా చెరువులు, కుంటలను నింపేందుకు చేస్తున్న కృషి ఎంతో అభినందనీయమని ఆత్మ చైర్మన్ కంచర్ల మహేందర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నియోజకవర్గంలో తాగునీటి సమస్య రాకుండా ముందస్తుగా స్పందించి నీటి విడుదల దిశగా అడుగులు వేసిన ఎమ్మెల్యే వీరేశంకు రైతులు,ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుతం కాలువల ద్వారా వస్తున్న నీటిని చెరువులు, కుంటలలోకి మళ్లించి పూర్తిస్థాయిలో నింపేందుకు రైతులు, ప్రజలు తమ వ్యక్తిగత అవసరాలను పక్కనపెట్టి అధికారులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఐటి పాముల రిజర్వాయర్ కింద ఉన్న చెరువులు, కుంటలను వరుస క్రమంలో ఆయా గ్రామాల జనాభా తాగునీటి అవసరాలను గమనంలోకి తీసుకొని ప్రాధాన్యత పద్ధతిలో నీటిని నింపడం జరుగుతుందని స్పష్టం చేశారు. నీటి ఎద్దడి నివారణకు చేపట్టిన ఈ కార్యక్రమంలో ప్రజలందరూ బాధ్యతాయుతంగా వ్యవహరించి పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు.

పట్టుబద్రులందరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి



ప్రజాపక్షం/త్రిపురారం : రానున్న శాసనమండలి పట్టుబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రతి ఓటు అత్యంత కీలకమని అర్హులైన పట్టుబద్రులందరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని మండల టిఆర్ఎస్ నాయకులు కోరారు.హాలియా పట్టణంలో మంగళవారం జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు కార్యక్రమానికి త్రిపురారం మండలం నుండి బీఆర్ఎస్ నాయకులు, ముఖ్య కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టభద్రులందరూ తప్పకుండా తమ ఓటును నమోదు చేసుకునే విధంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు, నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ పోరాటం కొనసాగిస్తూనే ఉందన్నారు. కాబట్టి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థికి పట్టభద్రులందరూ తమ మొదటి ప్రాధాన్యత ఓటును వేసిఅత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో త్రిపురారం పిఏసిఎస్ మాజీ చైర్మన్ జయరాం నాయక్, జిల్లా రైతు సమన్వయ సమితి మాజీ డైరెక్టర్ అనుముల శ్రీనివాస రెడ్డి, బైరం కృష్ణ, శ్యాంసుందర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, కలకొండ వెంకటేశ్వర్లు, రాయనబోయిన వెంకన్న, జంగిల్ శ్రీనివాస యాదవ్, నాగరాజు, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

జానయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన పటేల్



ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ : సూర్యాపేట మండలం బాలెంల స్టేజి సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన గోళ్ళ జానయ్య కుటుంబాన్ని తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి పరామర్శించి రూ.20వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా జానయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. వారి కుటుంబాలకు కష్టసమయాల్లో తోడుగా నిలుస్తామని భరోసా ఇచ్చారు. కార్యకర్తలే పార్టీకి బలమని, వారి కష్టసుఖాల్లో భాగస్వామిగా ఉంటూ, వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు ఎల్లప్పుడూ ముందుంటానని తెలిపారు.

పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం



ఎస్ఐ రావుల నాగరాజు ,ఎస్ఐ పి. పరమేష్



ప్రజాపక్షం/నూతనకల్ : పోలీస్ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని ఎస్ఐ రావుల నాగరాజు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను పురస్కరించుకొని బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజ రక్షణ కోసం, శాంతి భద్రతల పరిరక్షణ కోసం తమ ప్రాణాలను సైతం అర్పించిన వీర పోలీస్ సిబ్బంది త్యాగాలను స్మరిస్తూ, ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఈ ర్యాలీని నిర్వహించినట్లు తెలిపారు.

చింతలపాలెంలో

పోలీస్ అమరుల త్యాగాలు చిరస్మరణీయమని ఎస్ఐ పి.పరమేష్ అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను పురస్కరించుకొని మండల కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. అమరవీరుల ఆశయాలను కొనసాగిస్తూ, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

అర్హులైన గీత కార్మికులకు పెన్షన్లు ఇవ్వాలి



ప్రజాపక్షం/నకిరేకల్ : అర్హులైన గీత కార్మికులకు వెంటనే పెన్షన్లు మంజూరు చేయాలని, విచారణల పేరుతో కాలయాపన చేస్తూ కార్మికులను ఇబ్బందులకు గురిచేయవద్దని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రాచకొండ వెంకట్ గౌడ్ డిమాండ్ చేశారు.మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గీత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న కార్మికులు ఆర్థికంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. వయస్సు పైబడిన కార్మికులకు అర్హత ఉన్నప్పటికీ పెన్షన్లు మంజూరు కాకపోవడంతో వారు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెన్షన్ దరఖాస్తుల పరిశీలన పేరుతో పదేపదే విచారణలు నిర్వహిస్తూ మంజూరులో జాప్యం చేయడం సరికాదన్నారు.అర్హత నిర్ధారణ ప్రక్రియను త్వరగా పూర్తి చేసి పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పరిష్కరించాలని కోరారు.

మైనింగ్ నిలిపివేయాలి

16వ రోజు గ్రామస్తుల ధర్నా



ప్రజాపక్షం/దేవరకొండ: దేవరకొండ మండలంలోని కాచారం గ్రామంలో మైనింగ్ తవ్వకాలను నిలిపివేయాలని గ్రామస్తులు చేస్తున్న ధర్నా మంగళవారం 16వ రోజుకు చేరింది. తక్షణమే మైనింగ్ పనులు నిలిపివేయాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ ముది గొండ శ్యామలయ్య, ఉప సర్పంచ్ మల్లేష్, వార్డు సభ్యులు అరుణ, సాలయ్య, మహేష్, సరిత, ముత్యం, లింగయ్య, జంగయ్య, రాములు, కృష్ణ, శ్రీను, అచ్చయ్య, చంద్ర మౌళి, రాములు, సత్తమ్మ, మల్లమ్మ, కొండమ్మ, పార్వతమ్మ, సుషమ్మ, మదార్, లచ్చమ్మ, పెద్దమ్మ పాల్గొన్నారు.

వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు నేస్తం



ప్రజాపక్షం/డిండి: డిండి రైతు వేదికలో వ్యవసాయ ఉత్పత్తుల ప్రాసెసింగ్‌కు సంబంధించిన ఎగుమతి అవకాశాలపై మంగళవారం ప్రత్యేక రైతు నేస్తం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దేవరకొండ ఏడిఏ శ్రీలక్ష్మీ హాజరై రైతులకు పంటల వైవిద్యీకరణపై అవగాహన కల్పించారు. తక్కువ నీరు, తక్కువ పెట్టుబడితో సాగు చేసుకోగల చిరుధాన్యాలు, నువ్వులు, కుసుమలు, జొన్నలు, ఆముదాలు వంటి పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు. వరి సాగుకు బదులుగా ఆరుతడి పంటలను సాగు చేసుకోవడం ద్వారా నీటిని ఆదా చేయడంతో పాటు, పెట్టుబడి ఖర్చులను తగ్గించుకొని మెరుగైన లాభాలు పొందవచ్చని వివరించారు. అనంతరం డిండి రైతు వేదికలో సబ్సిడిపై వేరుశనగ, పెసర విత్తనాలను రైతులకు పంపిణి చేశారు. ఈకార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రోహోనా, వ్యవసాయ విస్తరణ అధికారులు సాయితేజ, విజయ, అంజలి, సర్పంచ్‌లు, సీఈవో బాల్‌రెడ్డి, ఎఫ్‌పివో సీఈవో సూర్యప్రకాశ్ రైతులు పాల్గొన్నారు.

ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు ప్రత్యేక శిక్షణ - ఎస్పి శరత్ చంద్ర పవార్



ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ : పోలీస్ శాఖకు ప్రజలే ప్రధానమని, సమస్యలతో స్టేషన్లకు వచ్చే ప్రతి బాధితుడికి భరోసా కల్పించడం పోలీసుల బాధ్యతని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అన్నారు.జిల్లా పోలీస్ శాఖలో పనిచేస్తున్న మహిళా కానిస్టేబుళ్లలో నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం, స్వీయ అవగాహన,సమర్థవంతమైన కమ్యూనికేషన్ నైపుణ్యాలను పెంపొందించేందుకు యుమీడ్ స్వచ్ఛంద సంస్థ సహకారంతో, టీజీపీఏ ఆధ్వర్యంలో మంగళవారం రెండు రోజుల ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ ముఖ్యంగా మహిళలు, బాలికలు, కుటుంబ సమస్యలతో స్టేషన్‌కు వచ్చినప్పుడు వారి సమస్యలను ఓపికగా విని, గౌరవప్రదంగా, సానుభూతితో వ్యవహరించాలని సూచించారు.బాధితులు భయం,సంకోచం లేకుండా సమస్యలు చెప్పుకునేలా స్టేషన్లలో నమ్మకమైన వాతావరణాన్ని కల్పించాలన్నారు.మహిళా సిబ్బంది విధి నిర్వహణలో ఆత్మవిశ్వాసంతో వ్యవహరిస్తూ, క్లిష్ట పరిస్థితుల్లో సంయమనంతో నిర్ణయాలు తీసుకోవాలని, కమ్యూనికేషన్ నైపుణ్యాలు,భావోద్వేగ నియంత్రణ,సమస్యల పరిష్కార సామర్థం పోలీస్ విధుల్లో కీలకమని తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి రమేష్, టీజీపీఏ డీఎస్పి శ్రీనివాసరావు,ఉమీడ్ ఎన్జీవో సభ్యులు రహమత్ ఉన్నిసా,నందిని,కౌశికి శర్మ,హానిత,ఉమెన్ పోలీస్ స్టేషన్ సీఐ మంజుల,అంజలి తదితరులు పాల్గొన్నారు.

మూల మలుపుల వద్ద పెరిగిన చెట్లతో పొంచి ఉన్న ప్రమాదం



ప్రజాపక్షం/నాంపల్లి : మండల పరిధి నుంచి హైదరాబాద్ వెళ్లే రహదారిలో చిట్టంపహాడ్ గ్రామం ఎస్సి కాలనీ వద్ద ప్రధాన రహదారిపై ఉన్న ప్రమాదకర మూలమలుపులు,పెరిగిన చెట్లతో వాహనదారులు ఆందోళన చెందుతున్నారు.ఈ రహదారిపై పలుచోట్ల ఉన్న మలుపుల వద్ద చెట్లు అడ్డంగా పెరగడంతో ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉందని స్థానికులు తెలిపారు. ముఖ్యంగా ఎదురెదురుగా వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొంటున్నారు.మలుపుల వద్ద వేగాన్ని నియంత్రించకపోయినా, ఎదురుగా వచ్చే వాహనాన్ని ముందుగా గుర్తించలేకపోయినా ప్రమాదం తప్పదని, ముఖ్యంగా రాత్రి వేళల్లో, పొగమంచు సమయంలో రాకపోకలు మరింత ప్రమాదకరంఅవసరమైన చోట్ల స్పీడ్ బ్రేకర్లు, రేడియం సూచికలు ఏర్పా చేయాలని స్థానికులు సంబంధిత అధికారులను కోరుతున్నారు.

బేటి బచావో బేటి పడావో కార్యక్రమం

ప్రజాపక్షం/నాంపల్లి : మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో బేటి బచావో బేటి పడావో కార్యక్రమాన్ని మంగళవారం మండల విద్యాధికారి అజయ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికలకు చదువు, ఆరోగ్యం, సాధికారత, భద్రత, సమానత్వం అందించినట్లయితే కుటుంబం, సమాజం, దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రస్తుతం మహిళలు విద్య, వైద్య, వైజ్ఞానిక రంగాల్లోనే కాకుండా రక్షణ రంగంలోనూ పురుషులతో సమానంగా రాణిస్తున్నారన్నారు. బాలికలందరూ ఎలాంటి ఇబ్బందులు లేకుండా చదువు కొనసాగిస్తూ జీవితంలో ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరారు. ఏమైనా ఇబ్బందులు ఎదురైతే ధైర్యంగా పెద్దలకు, ఉపాధ్యాయులకు తెలియజేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జెడ్పీహెచ్ఎస్ మహిళా ఉపాధ్యాయులు కె.అరుణ,కుమారి ఎం.ఇన్నశమ్మ, ఎం.శిరీష,ఎం.నీరజ తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యత



ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ : పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని జిల్లా అటవీ శాఖ అధికారి కె. దామోదర్ రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కుడకుడ జిఎంఆర్ టౌన్‌షిప్‌లో అక్షర ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన హరితహారం కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు మొరిశెట్టి లక్ష్మాదితో కలిసి ఆయన మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పచ్చదనం పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ తమవంతు బాధ్యతగా మొక్కలు నాటాలన్నారు. చెట్ల పెంపకంతో పర్యావరణ సమతుల్యతను కాపాడటంతోపాటు భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ ఉల్లా, ఫౌండేషన్ సభ్యులు రుద్రంగి కాళిదాస్, తిరుమల్ రెడ్డి, రామ్‌కుమార్ రెడ్డి, దామోదర్ రెడ్డి, ఉప్పల నాగయ్య, నజీర్ భాషా, రామలింగారెడ్డి పాల్గొన్నారు.

మంత్రి పొంగులేటి శ్రీనన్న జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహిద్దాం



ప్రజాపక్షం/ తిరుమలాయపాలెం : పాలేరు నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, ప్రజల ఆశాదీపం, రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి(శ్రీనన్న) జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని తిరుమలాయపాలెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎంపిపి కొప్పుల అశోక్ పిలుపునిచ్చారు. ఈ నెల 28న తిరుమలాయపాలెం మండల కేంద్రంలో కేక్ కటింగ్‌తో పాటు పలు కార్యక్రమాలు ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కొప్పుల అశోక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి ప్రస్థానంలో కీలక పాత్ర పోషిస్తూ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న తమ ప్రియతమ నాయకుడు శ్రీనన్న జన్మదిన వేడుకలను పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సమక్షంలో ఉత్సాహభరితంగా నిర్వహించేందుకు ఏర్పా ట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ వేడుకలను పార్టీశ్రేణుల ఐక్యతకు, నాయకుడిపై ఉన్న అభిమానానికి ప్రతీకగా నిలిపేలా ప్రతిఒక్కరూ భాగస్వామ్యులు కావాలని కోరారు. ఈ నెల 28న బుధవారం ఉదయం 11గంటలకు తిరుమలాయపాలెం మండల కేంద్రంలో జన్మదిన వేడుకలు, కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, ముఖ్య కార్యకర్తలు, యువజన నాయకులు, పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి.. క్రీడలకు దగ్గరవ్వాలి : సిఐ



ప్రజాపక్షం/దుమ్ముగూడెం: యువత మాదకద్రవ్యాలకు బానిసలు కాకుండా క్రీడలు, చదువు, ఆరోగ్యకరమైన జీవనశైలికి ప్రాధాన్యమివ్వాలని దుమ్ముగూడెం సీఐ వెంకటప్పయ్య సూచించారు. డ్రగ్స్ వ్యతిరేక అవగాహనలో భాగంగా అక్టోబర్ 27న స్థానిక ఇండోర్ స్టేడియంలో పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన బ్యాడ్మింటన్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు జగన్ మోహన్ చారి, శ్యామ్ ప్రసాద్, పోలీసు సిబ్బంది, స్థానిక యువత, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని బ్యాడ్మింటన్ ఆడారు. పోటీల్లో పాల్గొన్న వారికి ట్రోఫీలు అందజేశారు. ఈసందర్భంగా సీఐ మాట్లాడుతూ డ్రగ్స్, గంజాయి రవాణా లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిస్తే పోలీసులకు తెలియజేయాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు.

వెంచర్‌లో విద్యుత్ వైర్లు చోరీ



ప్రజాపక్షం/ రఘునాథపాలెం : ప్రభుత్వ అనుమతి పొందిన ఓ వెంచర్‌లో నాలుగు లక్షల విలువైన విద్యుత్ తీగలు చోరీ చేసిన సంఘటన మండల పరిధిలోని రఘునాథపాలెం రెవెన్యూ పరిధిలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే... రఘునాథపాలెం మండలం కోయచలక క్రాస్ రోడ్డులో ప్రభుత్వ అనుమతితో ఏర్పాటు చేసిన వెంకటేశ్వర ఎస్టేట్ వెంచర్ నందు సోమవారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు వెంచర్‌లో ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభాల నుంచి విద్యుత్ తీగలను చోరీ చేశారు. దీని విలువ సుమారు నాలుగు లక్షలు ఉంటుందని వెంచర్ నిర్వహకులు తెలిపారు. ప్రభుత్వ అధీనంలో ఉన్న వెంచర్‌లో విద్యుత్ సామగ్రి మాయం కావడం పట్ల పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీనిపై అధికారులు పూర్తి స్థాయిలో విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ఎవరైనా చోరీ చేశారా లేదా అక్రమంగా తరలించారా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వెంచర్‌లో విద్యుత్ తీగలను గుర్తించి విద్యుత్ సౌకర్యాన్ని పునరుద్దరించాలని కోరుతున్నారు. దీనికి సంబంధించి రఘునాథపాలెం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

ఎంపిపోలు, కార్యదర్శులు స్థానికంగా అందుబాటులో ఉండాలి

ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : అర్నాబ్ తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో జిల్లాలోని ఎంపిపోలు, పంచాయతీ కార్యదర్శులు స్థానిక కేంద్రాల్లో అందుబాటులో ఉంటూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా పంచాయతీ అధికారి జి. వినోద్‌కుమార్ ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని, అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు అధికారులు సిద్ధంగా ఉండాలని సూచించారు. ఎవరికి సెలవులు అనుమతించబడవన్నారు. లోతట్టు ప్రాంతాలు, పాత మట్టి ఇండ్లలో నివసిస్తున్న ప్రజలను గుర్తించి అవసరమైన సందర్భాలలో ముందస్తుగా సురక్షిత భవనాలకు తరలించాలని సూచించారు. పారిశుధ్యం, తాగునీటి భద్రతకు ప్రాధాన్యతనివ్వాలని, తాగునీటి ట్యాంకులను సూపర్ క్లోరినేషన్ చేయించాలన్నారు. లైన్ డిపార్ట్‌మెంట్లతో సమన్వయం చేసుకుంటూ అవసరమైన సహాయ సహకారాలను అందించాలన్నారు. ఎటువంటి అత్యవసర పరిస్థితి ఎదురైన వెంటనే కంట్రోల్ రూముకు సమాచారం అందించాలని జిల్లా పంచాయతీ అధికారి తెలిపారు.

పట్టభద్రుల ఓటరు నమోదుపై జనసేన వినతి



ప్రజాపక్షం/ముదిగొండ: ఖమ్మంనల్గొండవరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో అర్హులైన పట్టభద్రులందరూ ఓటర్లుగా నమోదు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని జనసేన పార్టీ నాయకులు కోరారు. ఈ మేరకు మంగళవారం ముదిగొండ మండల తహసీల్దార్ రవికుమార్‌ను జనసేన పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు ఖమ్మంనల్గొండవరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ, ఓటరు నమోదు ప్రక్రియ తదితర అంశాలపై తహసీల్దార్‌తో చర్చించారు. అర్హత కలిగిన పట్టభద్రులెవరూ ఓటరు నమోదుకు దూరం కాకుండా అవగాహన కల్పించాలని, వారు తమ పేర్లను ఓటరు జాబితాలో నమోదు చేసుకునేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. దానితో పాటు మండల పరిధిలోని ప్రజలు ఎదుర్కొంటున్న పలు స్థానిక సమస్యలను తహసీల్దార్ రవికుమార్ దృష్టికి తీసుకెళ్లారు.

సేవారత్న అవార్డుకు సత్తుపల్లి వాసి ఎంపిక



ప్రజాపక్షం/సత్తుపల్లి: విశ్వజనని ఫౌండేషన్ అందించే 2026 సేవారత్న అవార్డుకు సత్తుపల్లి పట్టణానికి చెందిన పోలిశెట్టి శివకుమార్ ఎంపికయ్యారు. గత 18 ఏళ్లుగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్, ఆర్యవైశ్య సంఘం ద్వారా సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు అంతిమ సంస్కారాల నిర్వహణలో ఆయన విశేష సేవలందిస్తున్నారు. డిసెంబర్ 20న నరసరావుపేటలో జరిగే విశ్వజనని ఫౌండేషన్ వార్షికోత్సవంలో ఈ అవార్డును ప్రధానం చేయనున్నట్లు ఫౌండేషన్ చైర్మన్ బొగ్గారపు బ్రహ్మానందం, సభ్యుడు మాడా ఉమామహేశ్వరరావు తెలిపారు. అవార్డుకు ఎంపిక కావడం పట్ల శివకుమార్ సంతోషం వ్యక్తం చేస్తూ, తనకు సహకరించిన మిత్రులు, ఆర్యవైశ్య పెద్దలు, పట్టణ ప్రముఖులకు కృతజ్ఞతలు తెలిపారు.

రాకేష్‌రెడ్డిని గెలిపించాలి



ప్రజాపక్షం/ అశ్వారావుపేట : త్వరలో జరుగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డిని గెలిపించాలని ఉమ్మడి ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి తక్కిసపల్లి రవీందర్ కోరారు. మంగళవారం అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలో మార్నింగ్ వాకర్స్‌తో మాటామంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి నల్గొండ ఎమ్మెల్సీ ఓటర్ల ఎన్రోల్మెంట్‌లో భాగంగా 2023 అక్టోబర్ నాటికి డిగ్రీ పూర్తి చేసిన ప్రతి ఒక్క పట్టభద్రులు ఎమ్మెల్సీ ఓటును ఎన్రోల్మెంట్ చేయించుకోవాలని తెలిపారు. అలాగే కేసిఆర్ సారధ్యంలో మెచ్చా నాగేశ్వరరావు నాయకత్వంలో జరిగిన అభివృద్ధిని వారికి తెలపాలని, రాబోయే పట్టభద్రుల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డికి తమ మద్దతును ఇవ్వాలని కోరారు. 2028 ఎన్నికల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని, కేసిఆర్ సారధ్యంలో అశ్వారావుపేటని మరింత అభివృద్ధి చేసుకుందామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల కో ఆర్డినేటర్ జూపల్లి రమణరావు, మాజీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు సుంక ప్రసాద్, మండల నాయకులు మందపాటి మోహన్‌రెడ్డి, రావు జోగేశ్వరరావు, కలపాల సురేష్, సాధు, రెహ్మాన్, ఉస్మాన్, బన్ను తదితరులు పాల్గొన్నారు.